వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 22 ఫిబ్రవరి 2024

### రాజసభ్య సభ్యునిగా
## డిక్లరేషన్ అందుకున్న మేడారఘునాథరెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మేడా రఘునాథరెడ్డి రాజ్య సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మంగళ వారం ప్రకటించారు. ఇందుకు సంబంధించి బుధవారం విజయవాడలో మేడా రఘునాథరెడ్డి ఎన్నికల అధికారం నుండి డిక్లరేషన్ ఫారం అందుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పి.సి. యోగీశ్వర్‌రెడ్డి, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ తంబెల వేణు గోపాల్‌రెడ్డి, రాజంపేట మండల జెసియస్ మండల కన్వీనర్ వెలగచర్ల గంగిరెడ్డి, సుండుపల్లి వైసిపి నేత శివారెడ్డి పాల్గొన్నారు.

## మంచినీటికి ఇక్కట్లు - పట్టించుకోని అధికారులు

వీరబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :



మండలంలోని తాటిగుంటపల్లిలో 10 రోజుల నుండి మంచి నీటి ఇక్కట్లు ఏర్పడ్డాయి. 10 రోజుల నుండి అక్కడ ఉన్న ప్రభుత్వ స్కీం బోరు అడుగంటిపోవడంతో మంచి నీటి కష్టాలు ఏర్పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న అధికారులు కూడా ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. దీంతో గ్రామస్తులు మంచి నీరు లేక చాలా కష్టాలు పడుతున్నారు. చుట్టు పక్కల రైతుల బోరుల నుండి కరెంట్ ఉండే సమయంలో కాపుకాసి తెచ్చుకోవడం జరుగుతున్నదని, నీటి కోసం కన్నీటి కష్టాలు తప్పలేదని తెలిపారు. స్థానిక నాయకులు కొందరు స్కీం బోరును, అందులో ఉండే పైపులను బయటకు తీసి పరిశీలించారు. అందులో ఉండే నీటి శాతం తగ్గిపోయిందని తెలుపుతున్నారు. నీటి శాతం తగ్గిపోవడం నీరు రావడం లేదన్నారు. తిరిగి రీ బోర్ చేస్తే గానీ నీళ్లు రావన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న మంచి నీటి ఇక్కట్లను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### పొత్తులతో గందరగోళంగా....
# అన్నమయ్య జిల్లా తెలుగుదేశం రాజకీయం

అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త

తెలుగుదేశం, జనసేనల మధ్య ఏర్పడిన పొత్తుతోనే అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఇబ్బందికరంగా ఉంటే తాజాగా బిజెపితో పొత్తు అంశం ఆ పార్టీ టికెట్టు ఆశిస్తున్న అభ్యర్థులను మరింత గందరగోళంలో పడేస్తుంది. బిజెపితో పొత్తు అంశంపై తెదేపా అధినేత చంద్రబాబు చర్చలు ఇంకా తుదిదశకు చేరుకోలేదు. దీంతో బిజెపితో పొత్తు అంశంపై క్లారిటీ వస్తే తప్ప అభ్యర్థులు ఎవరన్నది తేలదు. ఇప్పటికే రాజంపేట పార్లమెంటు స్థానం నుండి తెలుగుదేశం పార్టీ సుగవాసి బాలసుబ్రమణ్యం అభ్యర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసింది. ఇక అధికారికంగా ప్రకటించడమే తరువాయి. ఇలాంటి పరిస్థితుల్లో టిడిపి, జనసేన, బిజెపిల మధ్య పొత్తు కుదిరితే రాజకీయంగా ప్రయోజనాలు ప్రక్కన పెడితే దేశం పార్టీలో టికెట్లు ఆశి స్తున్న అనేకమంది అభ్యర్థుల నుండి ఇంటిపోరు ఎదుర్కొనే పరిస్థితులు తప్పేలా లేవు. పొత్తుల కారణంగా త్యాగాలు చేసేందుకు కూడా సిద్దంగా ఉండాలని, వారికి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని తెదేపా అధిష్ఠానం పేర్కొంటుంది. ఇకపోతే ఈ పార్లమెంటు స్థానం లోని పీలేరు అసెంబ్లీ నుండి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సోద రుడు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. బిజెపితో పొత్తు కుదిరితే రాజంపేట పార్లమెంటు బరిలో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని నిలబెట్టే అంశం తెరపైకి రానుంది. ఇందుకు తెదేపా అధినేత అంగీక రిస్తారా? లేదా? అన్నది తరువాత అంశం. ఇకపోతే ఇప్పటికే పొత్తులో జిల్లాలో రాజంపేట, మదనపల్లి స్థానాలను తమ పార్టీకి కేటాయించాలని జనసేన కోరు తోంది. అయితే ఎన్నికల్లో గెలుపు గుర్రాలే ప్రామాణికంగా చేసుకొని తెలుగు దేశం, జనసేన అధినేతలు పొత్తులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ స్థానాలపై కసరత్తు పూర్తి చేసినట్టు సమాచారం. జిల్లాలో జనసేన కోరుతున్న స్థానాలు కేటాయించాలంటే ఆపార్టీ సూచించే అభ్యర్థులు బలమైన అభ్యర్థిత్వాలుగా సర్వేలో తేలాల్సి ఉందని సమాచారం. మిగిలిన పీలేరు. పుంగనూరు, తంబళ్లపల్లి అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థిత్వాలపై తెదేపా తుది నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. రైల్వే కోడూరు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గంలో నెలకొన్న వర్గ రాజకీయాల కారణంగా ఇక్కడి వర్గనేతల మధ్య ఏకాభిప్రాయం కుదిర్చిన తరువాత అభ్యర్థిత్వం ఖరారు చేసే యోచనలో తెదేపా అధిష్ఠానముంది. రాయచోటి అసెంబ్లీ స్థానంలో తెదేపా తుది నిర్ణయం ఇప్పటికే తీసుకొంది. ఇక అభ్యర్థిని అధికారికంగా ప్రకటించ డమే తరువాయి. రాజంపేట, మదన పల్లి అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ టికెట్టు కోసం అరడజను మంది తీవ్రంగా యత్నిస్తున్నప్పటికి ఈ స్థానాల్లో అభ్యర్థిత్వం విషయంలో ఇప్పటికే తెదేపా అధినేత ఓ నిర్ణయం తీసుకొన్నట్టు సమా చారం. జిల్లాలో అభ్యర్థిత్వాలకు సంబంధించి ఈ రెండు పార్టీల శ్రేణుల నుండి అందు తున్న సమాచారం మేరకు రానున్న వారం, పది రోజుల్లో బిజెపి అంశంపై ఓ నిర్ణయం తీసుకొని ఉమ్మడి ప్రకటన వెలువడే పరిస్థితులున్నట్టు రాజ కీయ పరిశీలకులు భావిస్తున్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలు వడనుండడం, ఇప్పటికే అధికార వైసిపి జిల్లాలో అభ్యర్థిత్వాలకు సంబంధించి ప్రకటనలో ముందుండి, ప్రచారాన్ని కూడా ప్రారంభించిన నేపథ్యంలో త్వరగా అభ్యర్థిత్వాలు తేల్చాలని అధిష్ఠానంపై పలువురు తెదేపా నేతలు ఒత్తిడి తెస్తు న్నారు. కాగా జిల్లాలో జనసేన కోరుతున్న స్థానాలు విషయంలో మాత్రం పార్టీ నివేదికలు, సర్వేల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుందన్న ధీమాతో దేశం నేతలు న్నారు. ఏది ఏమైనా జిల్లాలో అభ్యర్థిత్వాలు ఖరారు అంశం జనసేన, తెదేపా పొత్తుతో ముడిపడి ఉండడంతో ఈ రెండు పార్టీల టికెట్టు ఆశిస్తున్న నేతలు ఉత్కంఠకు గురవుతున్నారు. ఇక బిజెపి అగ్రనేతలతో పొత్తు అంశంలో ఓ నిర్ణ యం తీసుకున్న తరువాత జిల్లాలోని రాజకీయాల్లో మరిన్ని మార్పులు చేర్పులు చోటుచేసుకునే పరిస్థితులు కానవస్తున్నాయి.




### ఆంధ్ర పితామహుడు, అమరజీవి
# పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ

**విగ్రహాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి**

కడప ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ మా అదృష్టంగా భావిస్తున్నాము అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు,ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం స్థానిక గోకుల్ సర్కిల్ వద్ద 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర పితామహుడు జీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం ఎస్ బి అంజాద్ భాష, సురేష్ బాబు, రామచంద్రారెడ్డి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ ఈరోజు ఎంతో శుభదినం దినం, పండుగ రోజు అని కూడా చెప్పవచ్చునని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర పితామహుడు జీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, వైశ్య సోదర సోదరీమణులు పాల్గొనడం ఎంతో సంతోష కరమైన విషయమని అన్నారు. కడప నగరాభివృద్ధిలో భాగంగా ఎన్నడూ లేని విధంగా ఎవరు ఆలోచించలేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గోకుల్ సర్కిల్ వద్ద 15 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ప్రతిష్టించడం జరిగిందని అలాగే ప్రారంభించుకోవడం కూడా జరిగిందని అన్నారు. ఈరోజు నుండి ఈ సర్కిల్ పేరు కూడా అమరజీవి పొట్టి శ్రీరాములు సర్కిల్ అని కూడా నామకరణం చేయడం జరిగిందన్నారు. గతంలో సినిమా థియేటర్ల పేరుతో సర్కిళ్లను పిలిచే వారమని, ఇలాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ఆ సర్కిల్లో కూడ లులను ఆ మహోన్నతమైన వ్యక్తుల పేర్లతో పిలవడం జరగాలని రాబోవు రోజుల్లో కూడా మహోన్నతమైన వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారి పేరుతో సర్కిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. గతంలో ఎవరు కడప నగర అభివృద్ధికి నోచుకోలేదని, గత పాలకులు విస్మరించడం జరిగిందని అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన సందర్భంలో కడప నగరం కొంత అభివృద్ధి చందడం జరిగిందని అన్నారు. నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కడప నగరాన్ని రూ 2500 కోట్లు తో అభివృద్ధి చేయడం జరుగుతోందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత అభివృద్ధి జరగలేదని ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయని ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమాన్ని అభివృద్ధిని గమనించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని చెప్పారు. తొలుత పొట్టి శ్రీరాములు 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని అంజాద్ భాష, కే సురేష్ బాబు, రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్ కుమార్, కార్పొరేటర్లు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాకేష్ చంద్ర, ఆర్యవైశ్య సంఘం గుప్త చంద్రశేఖర్, మునగ శ్రీనివాసులు యనమల రమణయ్య, ముల్లంగి కృష్ణమూర్తి, పలుకు సుబ్బరాయుడు, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్ర రెడ్డి, సుభాన్ భాష, పస్తం అంజి, సిహెచ్ సునీల్ కుమార్, అబ్దుల్ రౌఫ్, నాయకురాలు టీవీ సుబ్బమ్మ, నసీమా సుల్తాన్, ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

### రానున్న సాధారణ ఎన్నికల సన్నద్ధత, అభ్యంతరాలపై
# రాజకీయ పార్టీలతో సమావేశం



కడప ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేం దుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై.. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడినవని.. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో... రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. అందులో ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా.. సంబందిత ఎన్నికల అధికారులను సంసిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబందించిన ఫోటోలను అన్ని కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించడంలో సహకారం అందించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ.. చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ గా గుర్తింపబడిన ప్రతి కేంద్రంలో రెండు వెబ్ కామ్స్, మైక్రో అబ్జర్వర్ ను నియ మించడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు.. ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరుగుతోందని అన్నారు. డెత్, డూప్లికేట్ ఓటర్లను జాబి తా నుండి 100 తొలగించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసర మైన మేరకు అధికారుల నియామకాలు దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు. ఎన్ని కల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి 1,500 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నాయని, దీనికి అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటి వరకు అన్ని రకాల ఫారాలకు సంబంధించి తమ దృష్టికి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సవరిం చడం జరిగిం దన్నారు. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా పై ఇంకా ఏమైనా సందే హాలు వుంటే ఆయా నియోజక వర్గాల ఈఆర్వోల దృష్టికి తీసుకెళ్తే వాటిని 48 గంటలలోపే క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార యోగ్యమైనవైతే పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో కార్య క్రమాలు ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీల తరపున పనిచేసే ఐటి పర్సన్స్ కు కూడా త్వరలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రానున్నది మన ప్రభుత్వమే

### ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రానుందని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అనుకూలంగా సర్వేలు జేజేలు పలుకుతున్నాయని లోక్‌సభ ఫ్యానల్ స్పీకర్ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతిరోడ్డు మార్గంలోని వీఎస్ఆర్ కళ్యాణ మండపంలో వైకాప శ్రేణులతో పెద్దిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు తనపై ఇతర బాధ్యతలు కూడా ఉన్నందున కేడర్‌తో కలవడానికి తగినంత సమయం కేటాయించలేకపోయానన్నారు. ఇకపై అందరికి అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు విభేదాలు విస్మరించి పార్టీ విజయం కోసం కలిసి పనిచేయడానికి సంసిద్దులుగా ఉండాలని కోరారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో అభివద్దికి పెద్దిరెడ్డి కుటుంబ సహకారంతో కషి చేశానన్నారు. పట్టణానికి వంద పడకల ఆసుపత్రి నాలుగు వరుసల బైపాస్‌రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, హిందూ ముస్లీం, క్రైస్తవ స్మశాన వాటిక ఏర్పాటు వంటి ఎన్నో అభివద్ది కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాను ఇప్పటి వరకు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని అందులో రెండు సార్లు పీలేరు నియోకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. ఈనియోజకవర్గం నుంచి తాను వరుసగా రెండు పర్యాయాలు గెలవడానికి సహకరించి తోడ్పాటు అందించిన పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటానని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో పెద్దిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి పీలేరు, కేవి.పల్లె మండలాలకు ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకుని కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కషిచేయనున్నారని తెలియజేశారు. రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి అభివద్దికి రాజకీయ అభివద్దికి వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని పీలేరులో మైనారిటీల కోసం షాదీమహల్ నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు కేటాయించిందని తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు పంచాయతీల వారిగా పార్టీ కార్యకర్తలతో సమావేశమై క్షేత్రస్థాయిలో పార్టీ స్థితిగతులు నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న విభేదాలు, ఇతర సమస్యలపై సమీక్షించారు. ముందుగా జిల్లా పర్యాటక శాఖ కౌన్సిల్ సభ్యులు షేక్‌షాకీర్, షేక్ జావీద్, సచివాలయ అధ్యక్షులు సునీల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీతో ఎంపీ, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారు. సమావేశంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, నియోజకవర్గ బాధ్యులు సహదేవరెడ్డి, వైకాపా యువ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రెడ్డి, జీవి.రాకేష్‌రెడ్డి,ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు, అన్నమయ్య జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు డాక్టర్ హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటాచలపతి, సర్పంచి జీనత్‌షఫీ, మాజీ ఎంపీపీ కదిరి వెంకట రామయ్య, హుమయూన్, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో పెరుగుతోన్న దొంగతనాలు

బద్వేలు ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పట్టణంలో రోజురోజుకు దొంగతనాలు ఎక్కువవుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వారంలో ఒకసారి ఏదో ఒక ప్రాంతంలో చోరీ జరగడం పోలీసులకు అంతుపట్టడం లేదు. పోలీసుల నిఘా వైఫల్యమా లేక దొంగలు చాకచక్యంగా చోరీలకు పాల్పడుతున్నారా అనేది అంతుబట్టడం లేదు. దీనికితోడు అన్ని ప్రాంతాలలో నిఘానేత్రమైన సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసులు చోరీలను చేధించడంలో వెనుకబడిపోతున్నారు. వరుస చోరీలు ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నప్పటికీ ప్రజలు తేరుకోకముందే మరొక ప్రాంతంలో చోరీ జరుగుతోంది. దీంతో ప్రజలు ఇంటినుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని శివాలయం రోడ్డులో ఒక రిపోర్టర్ ఇంట్లో దొంగలు చొరబడి రూ.5లక్షలు విలువైన బంగారు, వెండి అపహరించారు. మూడు రోజుల క్రితం రిపోర్టర్ వారి బంధువుల వివాహానికి వెళ్లడంతో మాటేసిన దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇదిలా ఉంటే చోరీ జరిగిన చుట్టుపక్కల ఏ ఒక్క నివాసం లేకపోవడం దొంగలకు అనువుగా మారింది. అయినప్పటికీ ప్రధాన రహదారి కావడం , నిత్యం ప్రజలు తిరుగుతున్నా, ఎదురుగా మిల్లు ఉన్నప్పటికీ కొద్ది దూరంలో నివాసాలు ఉన్నప్పటికీ ఈ చోరీ జరిగింది. ఇదిలా ఉంటే సిద్దవటం రోడ్డులోని బియ్యం దుకాణంలో చోరీ జరిగింది. అలాగే పోలీసుస్టేషన్ ఎదురుగా టీ షాపులో చోరీ జరిగింది. ఇలా చోరీకి దొంగలు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని వారికి అనువైన ప్రదేశాన్ని ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. నిత్యం పోలీసులు నిఘా ఉందని చెబుతున్నప్పటికీ ఎక్కడ నిఘా ఉందో అర్థం కావడం లేదు. రాత్రి సమయంలో తిరుగుతున్న పోలీసులకు ఈ చోరీలు కనిపించకపోవడం దురదృష్టకరం, కేవలం బద్వేలులోనే ఇన్ని చోరీలు జరగడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టకపోతే దొంగలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉంది. రిపోర్టులో ఇంట్లో జరిగిన చోరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశానికి ఆదర్శం జగనన్న పాలన

### వాలంటీర్ల పురస్కార ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే



లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జగనన్న పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం జరిగిన లక్కిరెడ్డిపల్లె మండలంలోని వాలంటీర్ల పురస్కార ప్రధాన కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలనను సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. 2ఏవల జనాభా పరిపాలనను సరళీకరించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవనాలు, నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి పనులు కళ్లకు కట్టినట్లుగా కనపబడుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత తమదే అన్నారు. రూ.2.55 లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించడం జరిగిందని చెప్పింది చెప్పినట్లుగా సీఎం జగన్ చేస్తున్నారని ఆయన పాలనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ అంబాబత్తిన రమాదేవి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప మండలాధ్యక్షుడు సమర సింహారెడ్డి, సుబ్బరాయుడు, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి సభ్యులు రవీ రాజు, సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, రమణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే నా జీవితం అంకితం

- ఒక అవకాశం ఇవ్వండి.. మీ రుణం తీర్చుకుంటా
- రాయచోటి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా
- **మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గం ఆర్ఆర్ అభిమానులకు కార్యకర్తలకు ఆత్మీయులకు మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ఓటర్లను కోరారు. మండల కేంద్రంలోని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి స్వగృహంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన అన్నారు. 1999లో రాజకీయ (మిగతా 4వ పేజీలో)

## సీఎంను కలిసిన యోగీశ్వర్‌రెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పి.సి. యోగీశ్వర్‌రెడ్డి బుధవారం కలిశారు. రాజ్యసభ సభ్యులుగా మేడా రఘునాథరెడ్డి డిక్లరేషన్ ఫారం అందుకున్న తర్వాత యోగీశ్వర్‌రెడ్డిని తీసుకుని విజయవాడ వెళ్లారు. ఈ సందర్బంగా రాజంపేట నియోజకవర్గంలో నేతల మధ్య సమన్వయం కుదర్చడంలో యోగీశ్వర్‌రెడ్డి పని చేస్తారని ముఖ్యమంత్రికి తెలిపారు. రానున్న ఎన్ని కల్లో కష్టపడి పని చేసి రాజంపేటలో వైసిపిని గెలిపించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి యోగీశ్వర్‌రెడ్డిని కోరినట్లు తెలిసింది.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా హాస్పిటల్ సిబ్బంది పత్రికా ప్రకటన ఇవ్వగా బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణరావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందూ స్మశాణ వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసి డెంట్ మునీంద్ర, సుబ్బయ్య(బైక్ మెకానిక్), ఓబులేసు, కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్‌బాబు, సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఖాజీపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కడప-కర్నూలు జాతీయ రహ దారిపై బుధవారం దుంపలగుట్టు సమీపంలో స్కూటర్ అదుపుతప్పి రోడ్డుపై పూలు అమ్ముకుంటున్న రైతు పైకి దూసుకెళ్లింది. ఈ సం ఘటనలో దుంపలగట్టు గ్రామా నికి చెందిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అనే రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వేమిరెడ్డి సుధాకర్ (ర)రెడ్డిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## మాతృభాషలోనే అధిక జ్ఞానాభివృద్ధి

వైవీయూ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మాతృభాషలోనే జ్ఞానాభివృద్ధి అధికంగా ఉంటుందని గ్రహణ శక్తికి సృజనశీలతకు మాతృభాష ఆలంబనగా నిలుస్తుందని తెలుగు శాఖ ఆచార్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు కలసి నిర్వహించారు. బెంగాలీ భాషను అధికార భాషగా గుర్తించని కారణంగా తూర్పు పాకిస్తాన్ గా ఉండిన బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి విడిపోయిన సందర్భాన్ని ఈ మాతృభాషా దినోత్సవం గుర్తు చేస్తుందని అన్నారు. యుఎన్ జనరల్ కౌన్సిల్లో ప్రస్తావించిన నివేదిక ప్రకారం ప్రపంచ దేశాలు 2024లో ఆయా మాతృభాషలో పాలన వ్యవహారాలు నిర్వహిం చడం ద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రస్తావించడం మాతృభాష అవసరాన్ని నొక్కి చెప్పినట్లు అవుతుందని ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు. భాషా నైపుణ్యాలు మాతృభాషలో పెంపొందినంతగా ఇతర భాషల్లో పెంపొందించలేమని ఆర్ట్స్ విభాగం డీన్ ఆచార్య రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విద్యార్థులందరూ మాతృభాషలోని యాసను నుడికారాన్ని కూడా గుర్తించి భాష ఔన్నత్యాన్ని వినియోగించుకోవాలని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జి. పార్వతి వివరించారు. ఆచార్య పి రమాదేవి ఆచార్య ఎం ఎం వినోదిని పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ పథకంపై గ్రామసభ



ముద్దనూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని కొలవలి రైతుభరోసా కేంద్రంలో పిఎం కిసాన్ పథకం గురించి మండల వ్యవ సాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలవలి ఆర్బికేలో పీఎం కిసాన్ ఈకేవైసికి సంబంధించి 5మంది రైతులు పెండింగ్ ఉన్నారని, యన్‌పిసిఐ పెండింగ్ అనగా బ్యాంక్ ఖాతాకు ఆధార్‌కార్డు లింక్ లేకపోవడం వల్ల పిఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కావడం లేదని, కావున ఇలాంటి రైతులు అందరూ కూడ తమ బ్యాంక్ ఖాతాలకు యన్‌పిసిఐ లింక్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. మండలంలో మొత్తం 39మంది రైతులకు ఈకేవైసి పెం డింగ్‌లో ఉన్నట్లు, యన్‌పిసిఐ 32 మంది రైతులకు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన తెలిపారు. గ్రామ సభల ద్వారా ఇలాంటి రైతులను గుర్తించి అవగాహణ కల్పించి వారితో ఈకేవైసి ప్రక్రియ పూర్తి చేయి స్తున్నామని అన్నారు. ప్రతి రైతు ఈకేవైసి పూర్తి చేసుకుంటే 6వేల రూపాయలు పథకం ద్వారా లబ్ది పొందవచ్చునని తెలిపారు. పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసి 23వ తేది లోపల ఆర్బికే సిబ్బందిని కలిసి ఈకేవైసి పూర్తి చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈకే వైసి కాకపోతే రైతులకు ఏ పథకం వర్తించదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది యమ్.వెంకటరమణ, యన్. సుందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి, ప్రొద్దుటూరు పట్టణం మున్సిపల్ పార్కులో ఉన్న తెలుగు తల్లి విగ్రహం దగ్గర వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం రాష్ట్ర సభ్యులు డా.తవ్వా వెంకటరయ్య హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమిళులకు, కన్నడీకులకు ఉన్న భాషాభిమానం తెలుగు ప్రజలకు లేకపోవడం శోచనీయం అన్నారు. కనీసం తెలుగులో బోర్డులు పెట్టమని అధికా రులను పలు దఫాలుగా అడిగినా స్పందించలేదని అధికారులు కూడ తెలుగు భాష అభిమానంతో తెలుగు భాషకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగు తల్లిని స్మరించుకోవడం అవసరమని, ఈ తరం పిల్లలకు తెలుగుభాష పట్ల ప్రేమను పెంచాల్సిన అవసరం ఉందని తెలుగు భాషాభిమానులు తెలుగు కోసం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉంతని తాను ఆజన్మాంతం తెలుగుభాష కోసం సేవ చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సాహితీ మిత్రులు కొత్తపల్లి శ్రీను, కాశివరపు వెంకటసుబ్బయ్య, ఆరవేటి రాజా, కంభం పాములేటి, కాలే దేవానంద్, సుబ్బారావు, బాలగంగాధర్ భాషాభిమానులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపికి ఓటుతో బుద్ది చెప్పనున్న ప్రజలు

### టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటుతో ప్రజలు తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీ తో గెలిపించి వైసీపికి తగిన బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం ప్రొద్దు టూరు మున్సి పల్ పరిధిలోని 25వ వార్డు ఇంచార్జ్ దుస్తుమియా ఫ్రూట్స్ మర్చంట్స్ అధినేత ఖాదర్ వలీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటి భవి ష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. రాబోయేది తెలుగు దేశం ప్రభుత్వమేనని వైసిపి నాయకులు అరాచకాలను అక్రమాలను అరికట్టే రోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగ రాజు, స్థానిక టిడిపి నాయకులు జమీల్, షఫీవుల్లా, నూర్ మొహమ్మద్, అరాఫత్, నాజిర్ పాల్గొన్నారు.

## విలువ లేని చోట ఉండలేక వైసీపీ సభ్యత్వానికి రాజీనామా

### 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్ వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలి పారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గతంలోనే వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ తనను సస్పెండ్ చేసిన సంగతిని గుర్తు చేశారు. తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తారని వేచి చూశానని కానీ విలువ లేచి చోట ఉండ కూడదన్న ఉద్దేశంతో వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేసినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సురేష్ బాబుకు లేఖను పంపుతున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఆయన మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

చాపాడు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో బుధవారం నూతన ప్రాధమిక ఆరో గ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయరామరాజుతో పాటు మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, భీమవరం జాయింట్ కలెక్టర్ శెట్టిపల్లె రాం సుందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. 2 కోట్ల 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం అత్యాధునిక హంగులతో ఏర్పాటుచేశారు. ఆసుపత్రి స్థల దాత భీమవరం జాయింట్ కలెక్టర్ శెట్టిపల్లె రామ సుందర్ రెడ్డి వారి యొక్క సొంత వ్యవసాయ భూమి 1.40సెంట్లు ఆసుపత్రి నిర్మాణానికి ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరంగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మైదుకూరు నియోజవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, మండలాధ్యక్షుడు టి.లక్షుమయ్య, జిల్లా వైద్యాధికారి నాగరాజు, చాపాడు వైద్యులు డాక్టర్ రాజేష్, శ్రీవాణి, డాక్టర్ గీతామాధురి, ఓబులేసులు, ఎంపీడీఓ మహబూబ్ బి, ఈఓపిఆర్డి రాధా కృష్ణవేణి మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం

చాపాడు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చాపాడులోని భాస్కర్ రెడ్డి కాంప్లెక్స్ దగ్గర బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి అన్ని పంచాయతీలలో మెజార్టి తెప్పించి నియోజక వర్గంలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కోరారు. ప్రతి గ్రామంలోని ఓటర్లం దరిని కలిసి ఓటర్లతో మమేకమై ఈసారి ఎన్నికలలో తనకు అవకాశం ఇవ్వాలని అభివృద్ధి ఎంటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు చాపాటి హర్షవర్ధన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మునిశేఖర్ రెడ్డి, కిరణ్‌యాదవ్, బయపురెడ్డి, రవి, చిన్న సుబ్బ రాయుడు, అబ్దుల్, దస్తగిరి, షరీఫ్, రాహుల్, గుర్రప్ప యాదవ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు చేస్తున్న మోసం బయటపడింది

### ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

డీఎస్సీ పేరుతో ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తున్న వైనం హైకోర్టు తీర్పు ద్వారా బయటపడిందని ఉపాధ్యాయుల సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్జిటి పోస్టులకు బీఈడి వారికి అర్హత ఇవ్వడంపై హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం నాలుగు వారాల పాటు స్టే విధిస్తూ ఇచ్చిన తీర్పు ప్రభుత్వ వైఖరికి చెంపచెట్టు లాంటిదని అన్నారు. ఎస్జీజి పోస్టుకు అర్హత విషయమై దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో వివాదాలు జరుగుతుండగా మన ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నోటిఫికేషన్ విడుదల చేయడం వల్లే న్యాయస్థానంలో అడ్డంకులు వచ్చాయన్నారు. గతంలో కూడ 117 అనే జీఓ ద్వారా ప్రాధమిక పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్లను కేటాయించి వేలాది ఎస్జీటి పోస్టులు కనుమరుగవ్వడానికి కారణమయ్యాయని ఆరోపించారు. ఈ జీఓ కారణంగానే ప్రస్తుత డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఎస్జీజి పోస్టులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి అనాలోచిత చర్యల వల్ల ఒకవైపు ఉద్యోగులను, మరోవైపు నిరుద్యోగులను తీవ్రంగా నష్టపరుస్తున్న ప్రభుత్వానికి త్వరలోనే నూకలు చెల్లుతాయన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

### కమాండెంట్ మహేష్‌కుమార్

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



పోలీసుశాఖ అంటే క్రమశిక్షణ అనీ, హోంగార్డులు, పోలీసులు అంకితభావంతో అలవరచుకోవా లని రాయసీమ రీజనల్ హోం గార్డ్స్, కమాం డెంట్ ఎం. మహేష్ కుమార్ అన్నారు. స్థానిక మన్నూరు హైస్కూలులో హోంగార్డులకు పెరేడ్ నిర్వహించారు. హోంగార్డుల శారీరక ఆకృతి, ఫిజికల్ ఫిట్‌నెస్ విధి నిర్వహణలో ప్రాముఖ్యమన్నారు. హోంగార్డులు అంకితభావంతో పని చేసేందుకు ముందు వరుసలో ఉండాలన్నారు. విధి నిర్వహణపట్ల అలసత్వం పనికిరాదని చెప్పారు. ఉద్యోగరీత్యా ఫిజికల్ ఫిట్‌నెస్ ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం ప్రతి ఒక్కరితో ప్రత్యేకంగా మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. కార్య క్రమంలో ఎఆర్ రిజర్వు ఇన్‌స్పెక్టర్ చలపతి, సబ్ డివిజన్ హోంగార్డు ఇన్‌ఛార్జి మన్నూరు సిఐ మంజూనాథరెడ్డి పాల్గొన్నారు.

## తేనేకంటే తీయనైనది తెలుగుభాష

### విశ్రాంత న్యాయమూర్తి పి. రామాంజనేయులు

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రపంచంలోనే తెలుగుభాషకు ప్రత్యేకత ఉందనీ, రాజంపేట మాజీ సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్రేట్ పలుకూరి రామాంజనేయులు అన్నారు. స్థానిక రాయలసీమ హైస్కూలులో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు భాష మాధుర్యం తేనేకంటే మధురమైనదని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాషకు ఎంతో ప్రాచుర్యం ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి మాతృ భాష పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలన్నారు. మాతృభాషలో భావ వ్యక్తీకరణ చేసినట్లు ఇతర భాషల్లో చేయలేమని చెప్పారు. రీజెన్సీ నలంద లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగు పండిట్ గంగనపల్లె వెంకటరమణ మాట్లాడుతూ మాతృభాషను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. మాతృ భాషలో పట్టు ఉంటే ఇతర భాషల్లో సులభంగా నైపుణ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. కార ్యక్రమంలో రాయలసీమ హైస్కూలు కరస్పాండెంట్ లక్ష్మినారాయణ, ప్రధానోపాధ్యా యులు జమాల్‌బాష, కృష్ణ చైతన్య, కొండారెడ్డి, నలంద ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ రావు, అధ్యాపకులు వెంకట నాయుడు, విజయమ్మ, సిఇఓ విజయచందు, మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎస్.అబ్దుల్లా పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన రోడ్డు

### స్పందించిన రెవెన్యూ అధికారులు

ఒబులవారిపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో గ్రామం వద్ద కొంత మంది రైతులు సంబంధించిన భూములు సైంటికాల సైతం లెక్క చేయకుండా ఎంచక్కా ఫోల్స్ నాటి మూలతంతి తీశారని సమాచారం. వెంటనే తహసీల్దారు స్పందించి వీఆర్‌ఏలను సైంటి కాలువలు యథావిధిగా ఉండేలా తంతులను తీపించి ప్రజా అవసరాలకు ఉపయోగపడే భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

## సౌత్ ఇండియా ముసాయిదా యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష భేటీ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాదనకు కడప నగరం రవీంద్ర నగర్ సౌత్ ఇండియా మసాజ్ యాక్షన్ బోర్డు కన్వీనర్ ఎస్.జహీరుద్దీన్ హుసేన్, వైస్ కన్వీనర్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ ఈవీఎంల పనితీరు సరిగా లేదని ఈవీఎంల వల్ల దేశంలో ఒకే పార్టీకి ఫలితాలు రావడంతో ప్రజలు కూడా సందిగ్ధంలో ఉన్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ ముద్దు అనే కార్యక్రమం ఈనెల 23న రవీంద్రనర్ యూఎస్ మహల్‌లో జరుగుతుందని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ అహ్మద్, ఫాదర్ విల్సన్, ఫాదర్ మోహన్‌బాబు, సీపీఎం నాయకులు రామమోహన్‌రెడ్డి, సీపీఐ నాయకులు కేసీ బాదుల్లా, హేతువాద సంఘం నాయకులు సీఆర్‌వీ ప్రసాద్, జకీరుద్దీన్, తహీరుల్లా, ఖాదర్, సిరాజ్, బుకారి, జమీత్ బుకారి, రవీంద్రనగర్ యూత్ లీడర్ సయ్యద్ జహుద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం హటావో.. దేశ్ బచావో సభను జయప్రదం చేయండి

### - సంఘ సేవకులు సలావుద్దీన్



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

రాజ్యాంగ హక్కులను కాపాడు కునేందుకు దేశాన్ని ఆర్ఎస్ఎస్, బీజేపీల కబంధ హస్తాల నుంచి సంరక్షిం చుకునేందుకు అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై తెచ్చి ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ పేపర్లే ముద్దు అనే నినాదంతో పోరాటం సాగించేందుకు ముందుకు రావాలని సంఘ సేవకులు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ సలావుద్దీన్ పిలుపునిచ్చారు. ఈనెల 23న జరిగే ఈవీఎం హటావో దేశ్ బచావో సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో నగరంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు.

## రహదారి కష్టాలు తీర్చండి..

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కడప నగరం రవీంద్రనగర్ పాత బస్టాండు వద్ద ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతుంటే మా ప్రభుత్వంలో వంతెనలు నిర్మించాం మీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు కావస్తున్నా షహమీరియా, లా కాలేజీ వద్ద సింగల్ లైన్ వంతెనలు నిర్మించరా అని ఆయన సెల్ఫీ తీసుకుంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ప్రజా సేవకే నా జీవితం అంకితం

(మొదటి పేజీ తరువాయి)

రంగ ప్రవేశం చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది 25 ఏళ్లుగా తెదేపా కోసం పని చేశానని ఎమ్మెల్యే పదవి నాకేం కొత్త కాదని మీ బంధం నాకు ముఖ్యమని ఆయన అన్నారు. నా నమ్మకం నా కుటుంబం, నా శ్వాస, తెదేపానే అనుకున్నారని కొంత మంది నాయకులు నాపై అధిష్టానానికి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి తప్పుదోవ పట్టించారని అన్నారు. నిజాయితీగా రాజకీయాలు చేసినా తప్ప పదవిలో ఉన్నా లేకపోయినా నా శేష జీవితం కూడా మీకు అంకితం చేశారన్నారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆత్మీయ బంధువులుగా ఉన్న కార్యకర్తలను ఎప్పటికి మర్చిపోనన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గంలో మూడు వేల కోట్లతో అభివృద్ధి చేశామని చెబుతున్నారని ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలని ఆయన ఎద్దేవా చేశారు. నియోజక వర్గంలో ఎక్కడ చూసినా వేలకు వేల ఓట్ల శిలాఫలకాలు దర్శనమిస్తున్నాయి. తప్ప ఎక్కడా అభివృద్ధి చేసింది లేదన్నారు. నాలుగు సచివాలయాలకు రైతు భరోసా కేంద్రాలకు నాలుగు స్కూళ్లకు రంగులు వేశారు. తప్ప కొత్తగా ఏమీ కనపడలేదని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు, నాగ సుబ్బారెడ్డి, నర్సా రెడ్డి, ఆర్ఆర్ అభిమానులు, చంద్రమౌళీ, మహబూబ్ బాషా, భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, రామకృష్ణగౌడ్, నాగభూషణ్‌రెడ్డి, ఖాదరవల్లీ, హరిప్రసాద్, షంషీర్, ప్రభాకర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్ఆర్ అభిమానులు, బంధువులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



32వ డివిజన్‌లోని గడ్డి బజార్, బాలాజీ టెంపుల్ ప్రాంతాల్లో డివిజన్ ఇన్‌ఛార్జి ఆకేటి అర్జున్, మణిదీప్ ఆధ్వర్యంలో కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డప్పగారి మాధవి రెడ్డి జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, ఇంటింటికి వెళ్లి తెదేపా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు శివకొండారెడ్డి, అర్జున్, బుఖారి, దీపు, రవి, సాయి, విజయ్ బాబు, జిలానీ, బిట్ట శ్రీధర్, జావేద్, జమీల్ పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడి అమానుషం

### - ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



సమస్త ప్రజానీకానికి వార్తలను చేరవేస్తున్న పాత్రికేయులపై దాడి చేయడం వారిని భయభ్రాంతులకు గురి చేయడం, వారిని చంప డానికి ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచకమైన పాలన నడుస్తోందని దీనిని తొందరలోనే ప్రజలు చరమగీతం పాడతారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించలేని వారికి పాలించే అర్హత లేదని, పోలీసులు లాఠీలను పక్కనబెట్టి వైసీపీ కండువాలు జెండాలు ఇంత వరకు మోసినవి చాలని ఇకనైనా మీకు జీత భత్యాలు చెల్లిస్తున్న ప్రజల కోసం పని చేయాలని, అధికార భజనలు ఆపకపోతే ఖైదీలకు అయితే భద్రతగా మీరు ఉన్నారో రేపు వారి స్థానంలో మిమ్మల్ని చూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## పోస్టర్లు, ఫ్లెక్సీలపై జాగ్రత్తలు పాటించాలి

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పట్టణంలోని రాజకీయ పార్టీల నాయకులకు, పట్టణ ప్రజలకు మరియు వ్యాపారస్థులకు రానున్న ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా పోస్టర్లు, ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేయదలిస్తే మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని, పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని పోలీసు సబ్ డివిజనల్ అధికారి మురళీ తెలిపారు. పంచాయతీ సెక్రటరీ లేదా ఎంపీడీవో అనుమతి కూడా అవసరమన్నారు. ఫ్లెక్సీలు, బోర్డుల్లో వ్యక్తిగత దూషణకు పాల్పడరాదన్నారు. అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా పాపయ్య

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా దంపెట్ల పాపయ్య యాదవ్ నియమితులయ్యారు. తనకు పదవి ఇచ్చిన సీఎం వైఎస్ జగన్ మో హన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి ఇచ్చేందుకు కృషిచేసిన వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మదన్ మోహన్‌రెడ్డి, బలరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు.

## జీవీ సత్రం మీదుగా మఠంకు బస్సు ప్రారంభం

మైదుకూరు పిబ్రవరి 21, ప్రభాత వార్త



మైదుకూరు ఆర్టీసి బస్టాండు నుండి జీవీ సత్రం, మాచుగారిపల్లె మీదుగా బ్రహ్మంగారి మఠంనకు బస్సు సర్వీసు ప్రారంభించినట్లు ఆర్టిసి ట్రాఫిక్ ఇంచార్జీ విజయమ్మ,కంట్రోల్ ఎడిసి లక్షుమయ్య పేర్కొన్నారు.మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నుంచి మైదుకూరు నుండి గుడ్డివీరయ్య సత్రం, మాచుగారిపల్లె మీదుగా బ్రహ్మంగారిమఠంనకు బస్సు సర్వీసు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎం.నారాయణ, కె.మల్లేశ్వర రెడ్డి. ఆర్.వి.రాఘవరెడ్డి,ఎంపిటీసీ సభ్యులు అన్నయ్య, రామమోహన్ రెడ్డి,పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?

కడప ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందా అని అనుమానం కలుగు తుంది నిన్నటి దినం రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి మీద ఒంగోలులో దాడి చేయడం బాధాకరమైన విషయం డాక్టర్ రామచంద్ర రెడ్డి అతని మనసులు విశిక్షణారహితంగా దాడి చేయడం మనమం దరం చూసాం రాష్ట్ర రైతుల అన్ని సమస్యల మీద అవగాహన అవగాహన కలిగిన వ్యక్తి మరి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రైతు సమస్యలపై నిరంతరము పోరాటం చేస్తున్న నిత్య శ్రామికుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల పైన పూర్తి అవగాహన వ్యక్తి శ్రీనివాస రెడ్డి అటువంటి వ్యక్తి మీద నిష్కారణంగా దాడి చేయడం బాధాకరం దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం జి.మల్లికార్జున రెడ్డి ఆర్ సుధాకర్ రెడ్డి మండల తెలుగు రైతు అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 20 మద్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



దువ్వూరులో ఎటువంటి అనుమతులు లేకుండా విజయ్‌కుమార్ అనే వ్యక్తి 20 మద్యం బాటిల్లు అమ్ముతుండడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై రామ్మూర్తి తెలిపారు. పై అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో తనిఖీ చేశామని ఇందులో భాగంగా అక్రమంగా మద్యం అమ్ముతుండడంతో స్వాధీనం చేసఉకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ M. Shreya Reddy, daughter of No : 8431670N, Rank : NK/PO, Name: M Hrushi Kesava Reddy resident of House No: 3/152, Village & Post - Korrapadu, Tehsil- Proddatur, District- Cuddapah, State - Andhra Pradesh, Pin - 516359 have changed from M. Shreya Reddy to Mudiam Shreya Reddy vide Affidavit dated 10/02/2024 before Notary T. Tirumalesh Goud (GOMs. No.2034), Secunderabad, Telangana.
(Ro.No. 50467)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విలేకరిపై దాడి హేయమైన చర్య

కమలాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



రాప్తాడులో సిద్ధం సమావేశంలో ఫోటోలు తీస్తుండగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కృష్ణపై దాడి, పత్తికొండలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్, కర్నూలులో ఈనాడు కార్యాలయంపై వైకాపా అల్లరి మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని రాష్ట్ర వ్యాప్తంగా ఏపీడబ్ల్యూజె ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో భాగంగా కమలాపురంలో తహసీల్దారుకు, ఎస్సైకి విలేకరులు వినతిపత్రం అందించారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీతో ఐసీటీ అకాడమీ ఒప్పందం

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఐసీటీ అకాడమీ చెన్నైకి చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ ఎస్.దినకర్‌రెడ్డితో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. దీని వలన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, ఎమర్జిన్ టెక్నాలజీస్, స్కిల్ డెవలప్‌మెంట్ తదితర ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, కోఆర్డినేటర్ డా.వై.సుబ్బారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డిలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయించాలి

– ఎంపీడీవో రామకృష్ణ

కలికిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో నవరత్నాల ద్వారా పేదలందరికి ఇళ్లు పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులతో వేగవంతం చేయాలని ఎంపీడీవో రామకృష్ణ ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ పనులపై బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కలికిరి మండలంలో 1680 ఇళ్లు మంజూరు కాగా వాటిలో 900 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మిగతా ఇల్లు వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆర్థిక స్తోమత లేక ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేని లబ్ధిదారులకు ఇటీవల వివిధ స్థాయిల్లోని లబ్ధిదారులకు రూ.15వేలు, రూ.10వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం చేసిందన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చైతన్యపరచాలని ఎంపీడీవో ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. సమావేశంలో ఈఓఆర్డీ పరశురాం, కలికిరి మండలం హౌసింగ్ ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ చక్రపాణి, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, నాటు సారా స్వాధీనం

ఇద్దరు నిందితులు అరెస్ట్

కలికిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



మండలంలోని మహల్, కలికిరి పంచాయతీల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నిందితుడిని, కలికిరి పంచాయతీలో నాటు సారా విక్రయిస్తున్న నిందితుడిని కలికిరి సీఐ మోహన్ పర్యవేక్షణలో అరెస్టు చేసినట్లు ఏఎస్సై మహబూబ్ బాషా తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీ ఎర్రదొడ్డిపల్లెలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న నిందితుడు నాగేశ్వర్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ రూ.2700 ఉంటుందన్నారు. అలాగే కలికిరి పంచాయతీ తోపుకాడ హరిజనవాడ సమీపంలో నాటు సారా విక్రయిస్తున్న కె.నాగులు(35)ను అరెస్టు చేసి అతని వద్ద 4.5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఇద్దరి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మహబూబ్ బాషా తెలిపారు. ఈ దాడుల్లో మహిళా ఏఎస్సై లీలావతమ్మ, స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ కానిస్టేబుల్ రాజా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు సూచనలు ఇచ్చిన బ్యాంక్ మేనేజర్

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:




తంబళ్లపల్లె మండలంలోని ఐకేపీ మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్తా సూచించారు. బుధవారం ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా సంఘాల సమీక్షలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు విరివిగా వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ సహకారంతో అందాయని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు తమ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించడంతో పాటు అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఏపీ, గంగాధర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు పొందిన రుణాలు దుర్వినియోగం కాకుండా పాడి పశువులు, గొర్రెలు పెంపకం, చిన్న చిన్న వ్యాపారాలతో ముందుకు సాగాలన్నారు. ఏపీ గంగాదర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు పొందిన రుణాలు దుర్వినియోగం కాకుండా పాడి పశువులు, గొర్రెలు పెంపకం, చిన్న చిన్న వ్యాపారాలతో ముందుకు సాగాలన్నారు. అదే విధంగా పొదుపు సొమ్మును సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని రుణాలు త్వరగా చెల్లించి కొత్త వారికి అవకాశాలు కల్పించేలా సహకరించాలని సూచించారు. ఈసమస్యలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శీను, సీసీలు భవానీ శంకర్, ఆదిలక్ష్మి, భద్రయ్య, అంశీరాబేగం, మండలంలోని సంఘ మిత్రలు ఏవో సభ్యులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ఆరోగ్య సురక్ష

పులివెందుల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని వైకాపా నాయకులు పేర్కొన్నారు. పులివెందులలోని నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన వారిని వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళి, నాయకులు నాగరాజు, మోట రాజు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల మీట్

కలికిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 22న గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## పెద్దమండ్యం ఎస్ఐగా చెన్నకేశవ బాధ్యతలు

పెద్దమండ్యం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పెద్దమండ్యంఎస్ఐగా బుధవారం చెన్నకేశవ బాధ్యతలు స్వీకరించారు. రాజంపేట నియోజకవర్గం పెనుగులూరు మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికివచ్చినట్లు తెలిపారు. ఇక్కడవిధులునిర్వహిస్తున్న వెంకటేష్ మళ్ళీ మదనపల్లె తాలూకాకు బదిలీపైవెళ్ళారు. మండలంలో ఎలాంటిసమస్యలు ఉన్నాపరిష్కరిస్తానని,ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరుగకుండా ప్రజలకు న్యాయంచేస్తాననిఅన్నారు. ఎస్ఐ వెంటటేష్‌కు తోటి సిబ్బంది శాలువా కప్పి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిఖాన్, క్రిష్ణమూర్తి, శ్రీనివాసులు, కిరణ్, షామ్‌లు ఉన్నారు.

## రైతుల సంక్షేమానికి పెద్దపీట

మార్కెట్‌యార్డు ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు మార్కెట్‌యార్డు ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం మార్కెట్‌యార్డులో కమిటీ సభ్యులతో కలసి ఆయన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంనగా ఆయన మాట్లాడుతూ యార్డులో టమోటా రైతులకు అన్ని విధాల మంచి జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామన్నారు. ముఖ్యంగా జాక్‌పాట్ విధానాన్ని రద్దుచేసి రైతులకు అన్ని విధాల లాభదాయకంగా ఉండేలా చర్యలు తీసుకొంటామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల సహకారంతో మార్కెట్‌యార్డుకు వచ్చే రైతులు నష్టపోకుండా ఉండేందుకు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల సౌకర్యార్థం యార్డులో నీటి వసతి, మరుగుదొడ్లు కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే మార్కెట్‌యార్డులో రూ.50లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్‌ను నియమించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ బోర్‌వెల్ వెంకటేష్, కమిటీ సభ్యులు లక్ష్మిరెడ్డి, అపర్ణ,సుమ, రమణప్ప, భయన్న, జయమ్మ, శంకర్‌నాయక్, గంగులరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలంలో అధ్యక్షులు ముబారక్‌ఖాన్ ఆధ్వర్యంలో పర్యటించారు. ఈసందర్భంగా మండలంలోని 20మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో పార్టీ రోజురోజుకు బలపడుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రధానిగా రాహుల్‌గాంధీని చేసేందుకు కృషిచేయాలన్నారు. బిసిసెల్ అధ్యక్షులు రామిశెట్టి నాగరాజ, ఉపాధ్యక్షులు హరిప్రసాద్, చాంద్‌బాషా, మహిళాఅధ్యక్షురాలు అమరావతిలను నియమిస్తూ నియామకపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఎస్‌కె.బాషా, వైసురేంద్రరెడ్డి, నాగరాజు, ప్రసాద్, భయ్యారెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల ఇళ్ళస్థలాలపై బివైఎస్ నాయకుల నిరసన

అర్హులకు కేటాయించకుంటే ఆందోళనలే : బివైఎస్

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



చేనేత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో అధికార పా ర్టీ ప్రలోభాలతో అర్హత కలిగిన వా రికి కాకుండా బడా నాయకులకు, పార్టీ ప్రతినిధులకు కేటాయించడం పై బివైఎస్ నాయకులు నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత, పట్టుపరిశ్రమ ప్రోత్సాహకాలులో భాగంగా రీలింగ్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకునేందుకు నిరుపేద కార్మికులకు ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని, ఇందులో భాగంగానే మదనపల్లెలో 11మందికి గానూ 17కుంటల స్థలం రూ.3కోట్లు విలువ చేసే భూమి కేటాయించిందన్నారు. అయితే ఈ స్థలంలో అర్హులైన వారి ధరఖాస్తులను పక్కనపెట్టి అనర్హుల పేర్లతో స్థలాలు కేటాయించారన్నారు. మళ్ళీ అధికార పార్టీ నాయకులు కార్మికులను బెదిరిస్తూ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నార న్నారు. అర్హులైన వారికి స్థలాలుకేటాయించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు రామ్మోహన్‌నాయుడు, సుజాత, సుధాకర్‌రెడ్డి, బహుజన యువసేన నాయకులు పాల్గొన్నారు.

## రానున్నది టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వమే

జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. బుధవారం జనసేన పార్టీ నాయకులు బసినికొండ ప్రాంతంలో ఇంటింటికి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుతున్నారని వచ్చే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధిచెప్పి టిడిపి, జనసేనలను గెలిపిస్తారన్నారు. త్వరలోనే రామసముద్రం, నిమ్మనపల్లె మండలంలో పర్యటించి జనసేనను ఆదరించాలని కోరుతామన్నారు. ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామన్నారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. సిటిఎం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ నిర్మాణానికి తనవంతుకృషి చేస్తామన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు దారం అనిత, దారి హరిప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, ధరణి, సోనూ, సిద్దయ్య, శీనా తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండకు ఓ భక్తుడు గోదానం

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల పరిధిలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి ఓ భక్తుడు పాడి ఆవును గోదానం చేశాడు. పెద్దమండెం మండలం సిద్దవరం పంచాయతీ చింతమానువారిపల్లెకు చెందిన నాగమల్లప్ప, నాయుడు, లక్ష్మీదేవమ్మ, కుటుంబం పాడి ఆవును స్వామి వారికి వితరణ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, భూపతి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పాడి ఆవుకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాడి ఆవును మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మల్‌రెడ్డి గోదానం చేసిన నాగమల్లప్ప నాయుడు కుటుంబాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, గోదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ కమిటీ గవర్నింగ్ కౌన్సిల్‌మెంబర్‌గా అప్సర్‌అలీ

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఆర్ఐ విభాగం కువైట్ కమిటీని నియమించింది. అందులోభాగంగా కువైట్‌లో ప్రభుత్వ ఉద్యోగం చేసుకొంటున్న మదనపల్లెకు చెందతిన నస్యం షేక్ అప్సర్‌అలీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు.

## అంగళ్ళు మహాశివరాత్రి పోస్టర్లు ఆవిష్కరణ

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని అంగళ్ళుకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీమల్లేశ్వరస్వామి మహాశివరాత్రి మహోత్సవం ఆహ్వాన పత్రికలను బుధవారం కురబలకోట తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఆలయ ఛైర్మెన్ కాకర్ల క్రిష్ణమూర్తిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 4నుంచి 9వ తేది వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లును సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శివరాత్రికి భక్తులు జాగారం కోసం హరికథా కాలక్షేపం, భరతనాట్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## నిస్సార్‌ను కలసిన మండల వైసిపి నాయకులు

రామసముద్రం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌ను స్థానిక మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన స్వగృహంలో మూగవాడి పంచాయితీ స్థితిగతులపై వివరించారు. నిస్సార్‌ను కలిసిన వారిలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, బాస్కర్‌గౌడ్, వైస్ ఎంపిపి రమణారెడ్డి, లోకనాథం, కత్తి వాలెప్ప, జీకేచంద్ర, సర్పంచ్, ఉదయశంకర్‌రెడ్డి తదితరులు కలరు.

## చిన్నారిని చంపిన కేసులో ఇద్దరు అరెస్టు

ప్రయునితో కలసి ఘాతకానికి పాల్పడిన తల్లి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



మదనపల్లె మండలంలో ఓ మహిళ ప్రియునితో కలసి చిన్నారిని కొట్టి చంపిన కేసులో ఇద్దర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తాలూకా సిఐ శేఖర్ తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె మండలానికి చెందిన మయూరి నాగరాజు దంపతులకు ఆనంద్ సాకేత్, హరన్ సాకేత్ అనే ఇద్దరు కుమారులు కలరు. దంపతల మద్యవిభేదాలు రావడంతో విడిపోయారు. ఈ క్రమంలో ప్యాక్టరీలో ఉద్యోగం చేస్తూ మయూరి చిన్న కుమారున్ని పోషిస్తోంది. అక్కడే పనిచేసున్న శివశంకర్‌రెడ్డితో సహజీవనం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో శివశంకర్‌రెడ్డి ఈనెల 13న తన ఇంటిలో చిన్నారితోపాటు ఇంటిలో ఉన్నాడు. శివశంకర్‌రెడ్డి పనిమీద బయటకు వెళ్ళి వచ్చేలోపు పరుపుపైన మలవిసర్జన చేయడంతో కోపోద్రుక్తుడైన శివవంకర్‌రెడ్డి చిన్నారిని విచక్షణారహితంగా కొట్టాడు. గాయాలుపాలైన సాకేత్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయం తల్లికి తెలపగా తన కుమారుడు బకెట్‌లో పడి మృతి చెందాడని పోలీసులకు తప్పుడు సమాచారం అందించారు. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసిన సిఐ దర్యాప్తు చేయగా శివశంకర్‌రెడ్డి చిన్నారి సాకేత్‌ను కొట్టి చంపినట్లు తేలింది. దీంతో కేసుగా నమోదు చేసి శివశంకర్‌రెడ్డి, మయూరిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

కేవి.పల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



క్షయ వ్యాధిని అంతం చేయాలంటే ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా కషి చేయాలని టీబీ ముక్త గ్రామ పంచాయతీ వెరిఫికేషన్ టీం లీడర్ డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేవి.పల్లె మండలం మద్దిపట్లవాండ్లపల్లె గ్రామ ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలు తీరును ఆయన ఆధ్వర్యంలో అధికారుల బందం తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేసే సామాజిక ఆరోగ్య అధికారులు ,ఆశ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ నిర్దేశాల ప్రకారం సిబ్బంది క్షయ వ్యాధి నిర్మూలన సేవలు అందజేస్తున్నారా లేదా తనిఖీచేశారు. టీబీ రిజిస్టర్, చికిత్స కార్డులు, ల్యాబ్ పరీక్షలు, నిక్షయ్ డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్సుఫర్ వివరాలను తనికీచేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో క్షయ వ్యాధికి చికిత్స పొందిన వ్యక్తులకు నేరుగా సంభాషించి వారు పొందిన సేవల వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యులు రేష్మ, పవన్‌కుమార్, మోహన్, పురుషోత్తం సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడి అమానుషం

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



బుధవారం కర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడిని పీలేరు నియోకవర్గం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మండల అధ్యక్షులు మోహన్‌కష్ణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గురుమోహన్, ప్రధాన కార్యదర్శి గజేంద్ర, కార్యదర్శి నవీన్, కాపు సంక్షేమ యువసేన అద్యక్షులు సురేష్‌బాబు, రాజేష్, లోకనాద ఈనాడు కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడిని ఖండించారు. జిల్లా కార్యదర్శి కలప రవి మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛను వైసీపీ హరిస్తుందనడానికి ఈదాడులే నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని అప్పుడే ప్రజాస్వామ్యం విలువ కాపాడుకోగలమని నియోకవర్గ జనసేన పాత్టీ నాయకులు డిమాండు చేవారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## కార్మిక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

కార్మిక ఉద్యోగ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంభశివ తెలిపారు. బుధవారం ఏఐటియుసి పట్టణ కమిటీ సమావేశం తిరుమలప్ప అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, పార్కింగ్, డెయిల్‌వేజ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సురేష్‌కుమార్, రెడ్డప్ప, కార్యదర్శి ముభారక్, సివిల్‌సప్లై హామీలివర్కర్స్ యూనియన్ నరసింహులు, మునిస్వామినాయక్ పాల్గొన్నారు.

## డైరీని ఆవిష్కరించిన అసిస్టెంటు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్

బద్వేలు ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో బుధవారం ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బద్వేలు శాఖ కు సంబంధించి బాలికల వసతిగృహం-1 వార్డెన్ లక్ష్మిదేవి, ఆధ్వర్యంలో బుధవారం ఏఎస్ డబ్ల్యుఓ రామయ్య ఏపీజీఈఏ 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం బద్వేలు తాలూకా అధ్యక్షులు హుసేనయ్య, కార్యదర్శి పుష్పరాజు, సిద్దవటం అధ్యక్షులు మురళిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన అల్లరిమూకలపై చర్యలు తీసుకోవాలి

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



రాప్తాడు సభలో ఫోటో జర్నలిస్టు గ్రాఫర్ క్రిష్ణపై జరిగిన దాడి మరువకముందే కర్నూలోని ఓ పత్రికా కార్యాలయంలో కొంతమంది అల్లరి మూకలు దాడికి పాల్పడడం హేయనీయమని ఏపీయూడబ్ల్యూజె అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, జింకా జానీ, సుదర్శన్‌రెడ్డి, గోపిందరావు, రామతీర్థంలు పేర్కొన్నారు. ఈ దాడులను నిరసిస్తూ బుధవారం పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద ఏపీడబ్ల్యూజె ఆధ్వర్యంలో జర్నలిస్టులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే మీడియా వ్యవస్థ మసకబారుతుందన్నారు. ఇప్పటి వరకు అనేక దఫాలుగా జర్నలిస్టులపై దాడులు జరిగినప్పటికీ అధికారులు, ప్రభుత్వం గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మీడియాపై దాడికి పాల్పడిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు వి.వి.రమణ, దేవిరెడ్డి సురేష్, రఘురామిరెడ్డి, ప్రసాద్, హుసేన్‌తో గురునాథ్, రఘురాములు , వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, మైఖెల్, సంపత్, రవి, రమేష్, శివశంకర్, మౌలాలి, సురేష్, సుబ్బారావు, రాజు, మౌలాలి, సుబ్బరాయుడు, అనిల్, జయప్రసాద్, నరసింహ, శివశంకర్, అరుణ్, పి. అఖిల్, పూలబాబు, శివ, రాము, మీడియా సోదరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:



మండలంలోని సురభి గ్రామ బండ్లయ్య గారి పల్లి ఒడ్డున వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయానికి మండల వైయస్సార్‌సిపి ఇన్చార్జ్ కొండారెడ్డి బుధవారం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో ప్రదక్షణలు పూజారులతో నిర్వహించారు అలాగే పూజారులు ప్రదోష కాలపూజ మహాన్యాయ పూర్వక రుద్ర విశేషం తో పాటు హోమం మహా మంగళభారతి తీర్థ ప్రసాద ఇతరులలో గురించి పూజారులు ఆయనకు వివరించారు దీంతోపాటు ఆలయ పూర్వ విశిష్టత గురించి ఆయన పూజారులను అడిగి తెలుసుకున్నారు పూజలు ఆలయ శివలింగ పూర్వ పురాతనమైనదని ఈ శివలింగానికి ప్రత్యేక ఒక మంచి పేరు ఉందని ఆయనకు పూజారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలకృష్ణ మాధవి వైఎస్సార్సీపి నాయకులు అల్లపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు సంగిల్ విండో అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి మాజీ సింగిల్ విండో నాగిరెడ్డి మండల సమన్వయకర్త ఓబుల్ రెడ్డి వైసిపి నాయకులు వి మధుసూదన్ రెడ్డి,రామాంజ రెడ్డి బిసి కన్వీనర్ శ్రీనివాసులు జనార్ధన్ రెడ్డి నాగార్జున రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి విశేష స్పందన

వేంపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



పట్టణంలోని డివి సుబ్బారెడ్డి మెడికల్ స్టోర్స్‌లో బుధవారం డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మాతృశ్రీ ఐవీఎఫ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి సంతానలేమితో బాధపడుతున్న 37మంది దంపతులు హాజరయ్యారు. ప్రముఖ ఐవీఎఫ స్పెషలిస్టు, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోద శిబిరానికి విచ్చేసిన వారందరికీ ఉచితంగా పరీక్షించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ సంతానలేమికి కారణం స్త్రీ, పురుషులు ఇద్దరూ కావచ్చని తెలిపారు. ఇద్దరినీ పరీక్షించాకే ఒక నిర్ణయానికి రావచ్చన్నారు. మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్‌లో అత్యధిక వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మెట్రో నగరాలకు దీటుగా ల్యామినార్ ఎయిర్‌ఫ్లో ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, అనుభవజ్ఞులైన ఆంధ్రాలజిస్టులు, ఎంబ్రియాలజిస్టులు అందుబాటులో ఉన్నారన్నారు. ఈ శిబిరానికి విచ్చేసిన వారందరికీ 30రోజులు ఆసుపత్రిలో డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం అన్నారు. ప్రతి మంగళవారం మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్‌ల కూడా ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లుతెలిపారు. కావున ఈ అవకాశాన్ని సంతానలేమితో బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఐవీఎఫ్ క్లినిక్ జనరల్ మేనేజరు వనజ, శిబిరం నిర్వాహకులు డివి సుబ్బారెడ్డి, సిబ్బంది పవన్, శ్రీను, పూర్ణారెడ్డి, గంగా, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

– నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

వేంపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. వేంపల్లెలోని ప్రియాతోట, రెడ్డెయ్యకాలనీ ప్రాంతాల్లో బుధవారం వీరభద్ర, విజయ్, ఆనంద్, సుధాకర్ ఆధ్వర్యంలో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలుచేయబోయే పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అప్పుడు వేంపల్లెలో ఉన్న సమస్యలను తీర్చేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి శూన్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి వైపు అడుగులు వేసే చంద్రబాబును ప్రజలు గెలిపించుకోవాలని చెప్పారు. అభివృద్ధి కోసం టీడీపీ పట్ల ప్రజలు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, తెలంగాణ వల్లి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, ఎస్‌వి రమణ, రెడ్డికిషోర్, డి.వి.సుబ్బారెడ్డి, మహమ్మద్, డక్కా రమేష్, మడకా శ్రీనివాసులు, మేస్త్రీ రమణ, వేమకుమార్, రామాంజనేయరెడ్డి, గోగుల మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి, కత్తులూరు నాగ సుబ్బయ్య, కత్తులూరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జయహో బీసీ మీటింగ్

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అధ్యక్షతన జయహో బీసీ మీటింగ్ సమావేశం ఉంటుందని టీడీపీ నాయకులు తెలిపారు. ఉదయం 9.00గటలకు టీడీపీ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి నాయకులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.


తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన కుప్పం నియోజకవర్గం పరిశీలకులు ఖాదర్‌బాష

# అనుమతులు లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు నిషేధం

**మైదుకూరు డియస్పి వంశీధర్ గౌడ్**

**మైదుకూరు పిబ్రవరి 21, ప్రభాత వార్త :**



మైదుకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని మునిసిపల్, పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్లెక్సీలు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డియస్పి వంశీధర్ గౌడ్ హెచ్చరించారు. అలాగే ఊరేగింపులు ర్యాలీలు,ఇతరత్ర కార్యాక్రమాలల్లో డిజేలు ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.మోటారు సైకిల్,ఆటో,కార్ ర్యాలీలకు అనుమతి లేదని ముదస్తు అనుమతితో సాధారణ నడక ర్యాలీలకు మాత్రమే అనుమతి ఉందని ఎవరైన నిబందనలు అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డియస్పి హెచ్చరించారు.విద్వేషాలు రగిల్చేలా ప్లెక్సిలు ఉండకూడదని ఆయన తెలిపారు.నిర్వాహకులు పోలీసు అధికారుల నుండి అనుమతి పోందిన తేది,సమయము మరియు రూట్‌లోనే వెళ్లాలని, రెచ్చగోట్టే ప్రసంగాలు చేయకూడదని తెలిపారు.ఎప్పటికప్పుడు పోలీసు అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలని నిర్వాహకులకు చూచించారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలని తెలిపారు.స్కూళ్ల, హోస్పిటల్,ప్రార్ధన స్థలాల వద్ద ఎట్టి పరిస్థితులలో లౌడ్ స్పీకరును వినియోగించకూడదని తెలిపారు. రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల మధ్య ఎలాంటి వాయిద్యా పరికరాలు వాడకూడదని డియస్పి ఈ సంధర్బంగా గుర్తుచేశారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

**దువ్వూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలు తూచా తప్పకపాటించాల్సిన బాధ్యత బీఎల్‌ఓలపై ఉందని తహసీల్దారు ఉమారాణి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో ఎన్నికల నిబంధనలు, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, సౌకర్యాల వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సుగుణశ్రీ, ఎంఈవో భాస్కర్, డిప్యూటీ తహసీల్దారు అలీఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఓటరనజాబితాలో ఏవైనా తప్పులుంటే వాటిని వెంటనే సవరించాలన్నారు. తుది జాబితా ప్రకటించిన తరువాత ఎవరైనా మరణించి ఉంటే వారి పేర్లు తొలగించాలన్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత ప్రాధాన్యమైందని దీన్ని పారదర్శకంగా చూడాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికలకు సంబందించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నా రు. రెవెన్యూ, ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బీఎల్‌ఓలు

# పాఠశాల విద్యలో ఉత్తమ విధానాలపై శిక్షణలో మడితాటి నరసింహారెడ్డి

**సంబేపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



పాఠశాల విద్యలో అమలుపరుస్తున్న ఉత్తమ విధానాలపై శిక్షణకు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి హాజరయ్యారు. మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ నందు ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నుంచి ఆయన పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ పాఠశాలలో వినూత్నంగా అమలుపరుస్తున్న నీటి సంరక్షణ మరియు మొక్కల పెంపకం, పాఠశాలకు హాజరుకాని విద్యార్థులపై ప్రతి రోజు పేరెంట్స్‌తో నిర్వహించే ఫోన్ ఇన్ కార్యక్రమం, డిజిటల్ విధానంలో వినూత్న బోధన వంటి అంశాలపై ఆయన నివేదిక సమర్పించి చర్చించారు.

# అగ్ని ప్రమాద గర్భవతికి ఆర్థిక సాయం

**చిట్వేలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



చిట్వేలి మండల పరిధిలోని కేకే వడ్డేపల్లి గ్రామానికి చెందిన గర్భవతి మహాలక్ష్మికి బుధవారం రైల్వేకోడూరు వద్దెర సేవా సంఘం సభ్యులు 30వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. చలిమంట కాచుకుంటూ చీరకు నిప్పు అంటుకుని శరీరం వెనక వైపు కాలడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితురాలికి నగదు సాయంతో పాటు మందుల కిట్లు అందించామని సేవా సంఘం సభ్యులు తెలిపారు. పని చేస్తే కానీ పూట గడవని బాధిత కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి రవవి, యామల సిద్దేశ్వర, వలిపి కిట్టయ్య, బత్తల విజయ్, మల్లెబోయిన కృష్ణ, తమ్మిశెట్టి వెంకటేష్, బత్తల శివకృష్ణ, ఉప్పుతోలు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటిద్దాం-ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

**డాక్టర్ వై.శ్రీనివాసులు**

**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



పరిశుభ్రతను పాటించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని డాక్టర .శ్రీనివాసులు అన్నారు. వీరారెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 సమన్వ యకర్త సీ.హెచ్. ఈశ్వరయ్య 50 మంది వాలంటీర్లతో కలిసి ప్రత్యేక క్యాంపును 6వ రోజు గుంతపల్లె గ్రామంలో ఎస్టీ కాలనీ నందు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూపీహెచ్‌సీ డాక్టర్ వై.శ్రీనివాసులు మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా మట్టిలో ఆటలాడుతారని కావున వీలైనంత వరకు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలో చిన్న చిన్న వ్యాధులతో బాధపడతున్న వారిని పాఠశాల వద్దకు తీసుకురాగా వారికి శ్రీనివాసులు వైద్య పరీక్షలు చేసి అనంతరం వైద్య సిబ్బంది మందులు పంపిణీ చేశారు. టీచర్ హేమలత, ఎం. దొరస్వామినాయక్ పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై అవగాహన

**వీరబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :**

మండల కేంద్రంలోని బస్టాండు వద్ద బుధవారం మండల కేంద్రంలో కళాజాత బృందం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాజాత బృందాలు తెలిపాయి. పాటల ద్వారా నాటకాల ద్వారా ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయవల్ల, హెల్త్ అసిస్టెంట్ నాగయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**ఆర్డీఓ హరిప్రసాద్**

**రామసముద్రం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

రాబోయే ఎన్నికల నేపథ్యంలో భాగంగా అధికారులకు కేటాయించిన విధులు నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆర్డీఓ హరిప్రసాద్ సూచించారు. బుధవారం మండల పరషత్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి నారాయణస్వామి, రెవెన్యూ సిబ్బంది, ఎస్ఐ చంద్రశేఖర్‌లతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్డీఓ హరిప్రసాద్‌కు తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందిచే పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ సాధ్యమైనంత దగ్గరలో వస్తుందని ఆలసత్వం వహించకుండా వారికి కేటాయచించిన విధుల నిర్వహణకు సిద్ధం కావాలని సూచించారు. ఓటరు జాబితాలో అవకతవకలు లేవని బిఎల్ఓలు తెలిపారు. బిఎల్ఓలు ప్రతి ఇంటి ఇంటికి తిరిగి క్షుణ్నంగా వెరిఫికేషన్ చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ప్రతి ఓటర్ ఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. కర్నాటకాలో నివాసం ఉండి ఓటు ఆంధ్రాలో ఉంటే తక్షణమే తొలగించాలన్నారు. తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, కరెంటు, నీరు, గాలి, వెలుతురు ఉండేటట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలిపామన్నారు. సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్నంగా పరనిశీలించి అక్రమ మద్యం, నగదు, రవాణాను అరికట్టాలని అన్నారు. పోలీసులు ఎంతో సహనంతో విధులు నిర్వహించాలన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి రోజూ కర్నాటక బార్డర్‌లో పోలీస్ సిబ్బందిచే ప్రతి వాహానాన్ని తనిఖీ చేయిస్తున్నామన్నారు. రౌడీషీటర్లపై నిఘా పెట్టామని ఎంతటివారినైనా గుండాయిజం చేస్తే వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఆర్డీఓ పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ నాగరాజు, ఎంఈఓ హేమలత, రెవెన్యూ సిబ్బంది, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబ వైద్యుల విధానం ఆకస్మిక తనికీ

**జిల్లా వైద్యాధికారి కొండయ్య**

**కేవి.పల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**



మండలంలోని గోరంట్ల పల్లె గ్రామ పంచాయతీ జంగంపల్లె గ్రామం నందు నిర్వహించిన కుటుంబ వైద్యుల విధానాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య ఆకస్మికంగా తనికీచేశారు. 104 వాహనం నందు నిర్వహిస్తున్న ఓపీ రిజిస్టరు మందుల నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ జీవనశైలి వ్యాధులకు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులతో బాదపడుతున్న వారికి సేవలందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపరాదని ఆదేశించారు. సొరకాయలపేట గ్రామ పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లె ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. టీకాల నిల్వ, లబ్దిదారుల డ్యూలిస్టును తనికీచేసి అర్హులైన ప్రతి గర్భవతి, బిడ్డలకు వంద శాతం టీకాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి చంద్ర మైత్రి సుధా ఆరోగ్య కార్యకర్తలు, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

**పీలేరు, ఫిబ్రవరి 21ప్రభాతవార్త:**

వాల్మీకిపురంలోని ప్రభు త్వాసుపత్రికి వచ్చేరోగులకు పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం వాల్మీకిపురం ప్రభు త్వాసుపత్రిలో రక్తనిల్వ కేంద్రాన్నిప్రారంభించారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసమయ్యే వారికోసం రక్త నిల్వ కేంద్రంలో రక్తం భద్రపరచడం కోసం ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నీళ్ల భాస్కర్, ఉర్దూ అకాడమి డైరెక్టర్ కలీమ్, డాక్టర్ ఫైరోజా బేగం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

పులివెందులలో పురాతన చరిత్ర కలిగిన శ్రీరంగనాథస్వా మి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయ ని ఆలయ కమిటి చైర్మన్ చింత కుంట సుధీకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరప త్రాలను పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి గాంచిన రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడిరమణ, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, చంద్రమౌలి, పురుషోత్తం, డేనియల్, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌలి, సి.కె.వెంకటనాథరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# బద్వేలు అభివృద్ధికి ఎమ్మెల్సీ కృషి అభినందనీయం

**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



వైసీపీ ప్రభుత్వం లో బద్వేలు నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందిందంటే ఎమ్మెల్సీ గోవిందరెడ్డి తోనే సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, జడ్పీటీసీ పోలిరెడ్డి, వైస్ చైర్మన్ గోపాలస్వామితో పాటు పలువురు అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి జన్మదినం సందర్భంగా బద్వేలు పట్టణంలోని పలువురు నాయకులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బద్వేలు మున్సిపాలిటలో సీసీ రోడ్లు మున్సిపల్ నూతన భవనం, ఆర్డీవో కార్యాలయంతో పాటు పలురకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరాయంగా అందుబాటులో ఉంటూ కృషిచేస్తున్న ప్రజానేత ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు.కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బోడపాడు రామసుబ్బారెడ్డి, బంగారు శ్రీను, పుత్తా శ్రీరాములు,కేశరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివయ్య, మౌలాలి, మల్లేశ్వరరెడ్డి, తోట నాగేశ్వరరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మక్కా మదీనాకు బయలుదేరిన ముస్లిం సోదరులు

**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



ముస్లింలకు అత్యంత పవిత్ర స్థలమైన మక్కా మసీదును దర్శించుకునేందుకు బుదవారం సిద్దవటం రోడ్డు సుమిత్రానగర్, మౌలాలి బియ్యం దుకాణం వద్ద నుంచి సుమారు 50 మంది ముస్లిం సోదరులు మత గురువు మౌలానా అబ్దుల్ జఫార్ ఆధ్వర్యంలో బద్వేలునుంచి ప్రత్యేక బస్సులో హైదరాబాదుకు బయలుదేరారు. రేపు ఉదయం హైదరాబాద్ నుంచి మధ్యాహ్నంలోపు మక్కా మదీనాను దర్శించుకోనున్నట్లు వక్ఫ్‌కమిటి బోర్డు డైరెక్టర్ షేక్ మహమద్ ఉమర్, మౌలాలి, గఫూర్ , షఫి, షేక్ ఖాదర్‌వల్లి , అబ్దుల్ జబ్బార్ తెలియజేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు

**పులివెందుల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



పులివెందుల పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో మున్సిపల్, పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పులివెందుల డీఎస్పీ కె.ఎస్.వినోద్‌కుమార్ తెలిపారు. ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. మోటారు సైకిళ్లు, ఆటో, కారు ర్యాలీలకు అనుమతి లేదన్నారు. ముందస్తు అనుమతితో సాధారణ నడక ర్యాలీలకు మాత్రమే నిబంధనల మేరకు అనుమతించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ఎలాంటి కార్యక్రమాలకు కూడా డిజెలకు అనుమతి లేదని ఆయన తెలిపారు. నిర్ణీత ప్రమాణాల మేరకు డెసిబుల్స్‌లో మాత్రమే ధ్వని వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపైనే ఉందన్నారు.

# రక్తదాన పునర్జన్మనిస్తారు

**పులివెందుల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



తల్లి జన్మనిస్తే.. రక్తదాత పునర్జన్మనిస్తారని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. పులివెందులలోని వైఎస్ఆర్ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, హెచ్‌వోడీ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ కల్యానిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం గొప్పదన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలవ్వాలని కోరారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిపికెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆదినరేష్, డాక్టర్ షరీఫ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు డాక్టర్ కేశవకుమార్, డాక్టర్ మహేష్, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి, డాక్టర్ తనూష, డాక్టర్ లక్ష్మిప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అన్న ముఖ్యమంత్రి సీఎం జగన్ ఒక్కరే

**– సీఎంపై బీటెక్ వ్యాఖ్యలు హాస్యాస్పదం**

**వేంపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై బీటెక్ రవి వ్యాఖ్యలు హాస్యాస్పదం అని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అయితే సిద్ధం బహిరంగ సభలో లక్షల మంది జనసంద్రం కావడతో టీడీపీ నేతలు ఓర్వలేక సీఎం జగన్‌పౌ చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి వర్గాలకు రూ.లక్ష నుండి రూ.3లక్షల మేర లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా మేలు జరిగి ఉంటే తనకు ఓటు వేయమని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో అవన్నీ చేశామని, కాబట్టి మేము సిద్ధమే.. మీరు సిద్ధమా అని సవాల్ విసరడమే ఈ బహిరంగ సభల ముక్య ఉద్దేశ్యం అన్నారు. కానీ టీడీపీ నేతలు దేనికి సిద్ధమంటూ సీఎం జగన్‌ను విమర్శించడం సరికాదన్నారు. వేంపల్లె మండలంలో దాదాపు రూ.500కోట్లు పైన అభివృద్ధి పనులు జరిగాయని, గత టీడీపీ హయాంలో ఏమి అభివృద్ధి జరిగిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టీడీపీ నేత బీటెక్ రవి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చారని, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, హజ్ కమిటి డైరెక్టరు మునీర్, యువజన విభాగ అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్, కోఆప్షన్ అసానయ్య, ఎంపీటీసీలు కటిక చంద్ర, మణి, హబీబుల్లా, ప్రదీప్, బ్రహ్మయ్య, నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, నిసార్, జయరాములు, అంజి, క్రిష్ణయ్య పాల్గొన్నారు.

# కడప జిల్లాలోకి నందలూరు మండలం

**పీఎంను కోరిన మేడా సోదరులు**

**రాజంపేటఅర్బన్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలాన్ని కడప జిల్లాలో పరిధిలోకి చేర్చాలని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సిఎంను కోరారు. వీరిద్దరు బుధవారం మేడా సోదరులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. నందలూరు మండల ప్రజలు తమను కడప జిల్లాలోకి చేర్చాలని చాలా కాలంగా కోరుతున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రాయచోటికి వెళ్లాలంటే దూరమవుతుందని కోరినట్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించిన ప్రక్రియను సీఎంఓ పిఎస్ ధనుంజయరెడ్డిని ఆదేశించినట్లు తెలిపారు.దీని వల్ల రాజంపేట నియోజకవర్గంలోని మూడు మండలాలు, కడప జిల్లాలో మూడు మండలాలు అన్నమయ్య జిల్లా పరిధిలోకి రానున్నాయి. ప్రస్తుతం అన్నమయ జిల్లా పరిధిలో సుండుపల్లి, వీరబల్లి, రాజంపేట , నందలూరు మండలాలు ఉన్నాయి. తాజాగా మేడా సోదరులు నందలూరును కడప జిల్లాలోకి చేర్చమని కోరడంతో కడపకు మూడు, అన్నమయ్య జిల్లాకు మూడు మండలాలు చేర్చినట్లు అయింది.

# గురువును మించిన దైవం లేదు - ప్రిన్సిపాల్ రఘురామయ్య

**వీరబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :**

గురువును మంచిన దైవం మరొకటి లేదని వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య తెలిపారు. బుధవారం కళాశాల అధ్యాపకులైన శ్రీనివాసులు శెట్టి, రామ నారాయణ ముందస్తు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అధ్యాపకుల గురిం కొనియాడారు. సమాజంలో పూజింపబడే వారు గురువులేనన్నారు. అనంతరం వారిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైసిపి నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి సతీ సమేతంగా హాజరైయ్యారు.కార్యక్రమంలో కలకడ ప్రిన్సిపాల్ రమణయ్య, బోటనీ లెక్చరర్ నరసింహారెడ్డి, వేంపల్లి వాసవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేంద్ర, అధ్యాపకులు రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చిన్నమండెం, ఫిబ్రవరి 1(ప్రభాతవార్త):**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రమేష్‌బాబు సూచించారు. బుధవారం మండల పరిధిలోని చాకిబండ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్నాయని గుడ్డిగా ఎవరు చెప్పినా వినరాదన్నారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్ మోజులో పడి ఆన్‌లైన్ మోసాల బారినపడకూడదన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మాతృభాషతోనే మానవ జాతి మనుగడ

**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



మాతృభాషను నిం ర్లక్ష్యం చేస్తున్నారని, తెలుగుభాషా వికాసా సమితి జిల్లా అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా వెల్ల సాహితీపీఠం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలుగు తల్లికి జోహార్లు- తెలుగు భాషకు జేజేలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యావ్యవస్థల మాతృభాషపై మమకారం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం కడుఎజిల్లాలో 20 శాతం కూడా తెలుగు భాష అమలు కావడం లేదన్నారు. ఈకార్యక్రమంలో సుబ్బరాయుడు, శ్రీరామమూర్తి, రాయుడు , హుస్సేన్, అబ్దుల్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లిని క్వింటా 3వేలకు ప్రభుత్వమే కోనాలి

**మైదుకూరు పిబ్రవరి 21, ప్రభాత వార్త :**



ఉల్లి రైతులను ఆదుకునేందుకు క్వింటా 3వేల రూపాయలతో ప్రభుత్వమే కోనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం డిమాండు చేసింది.బుధవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కడప జిల్లా సమితి విలేకరులసమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంవి, సుబ్బారెడ్డి,పోతిరెడ్డి భాస్కర్,జిల్లా సహాయ కార్యదర్శి బాల చంద్రయ్య,జిల్లా సమితీ సభ్యులు మోహన్ పాల్గోన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఉల్లి రైతులను ఆదుకునేందుకు క్వింటాలు 3వేల రూపాయలతో ప్రభుత్వమే కోనుగోలు చేయాలని తద్వార రైతులు పండించిన పంటకు గిట్టుబాటు దర ధక్కుతుందని తెలిపారు.ప్రభుత్వం ఉల్లి ఎక్స్పోర్ట్‌ను నిషేధించిన నేపధ్యంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర పల్పించ కుండా చెస్తుందన్నారు.

# ఎన్నికలు అతి ముఖ్యము

**ఎన్నికల అధికారి కె.లీలారాణి**

**రైల్వేకోడూరు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



127-కోడూరు నియోజకవర్గము నందలి డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన కళాశాల, అనంతరాజుపేట నందు ఈ రోజు ఉదయము ఎన్నికల అధికారి కే.లీలా రాణి రాజంపేట డి.ఎస్.పీ.వి. కే.చైతన్య తో ఎన్నికల ఇ.వి.ఎం లను బద్రపరుచు స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోడూరు సి.ఐ టి.బాబు,ఎస్.ఐ డాక్టర్ నాయక్,ఎన్నికల ఉప తహసిల్దారు,ఎ సిద్దేర రావు మరియు మండల సర్వేయరు సుదర్శన్ పాల్గొనడం జరిగినది.తదుపరి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగినది.

# ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

**గాలివీడు, ఫిబ్రవరి 21(ప్రభాతవార్త):**



గాలివీడు పట్టణంలోని స్థానిక రెడ్డప్ప గారి రాజగోపాల్‌రెడ్డి జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓలు నాగరాజు, శ్రీనివాసులు, కళాశాల గౌరవ సలహాదారు ఓబుల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి, శివప్రసాద్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కళాశాలలో నేర్పిన క్రమశిక్షణతో జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో సమయం వృధా చేయకుండా విద్యార్థులు లెక్చరర్స్ చెప్పినవి మంచి మార్కులు తీసుకువచ్చి తల్లిదండ్రులకు, విద్యనేర్పిన గురువులకు కళాశాలకు పేరు తీసుకురవాలని సూచించారు. అనంతరం అతిథులు, అధ్యాపకులను దుశ్శాలువాలతో ప్రత్యేకంగా సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఆ తర్వాత విద్యార్థినులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, సినిమా పాటలకు వేసిన స్టెప్పులు అందరిలో నూతనోత్తేజాన్ని నింపాయి.కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి, అధ్యాపకులు శివప్రసాద్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, రాజసుబ్బారెడ్డి, రమణ, మహేష్ నాయుడు, అయ్యప్ప, జనార్ధన్‌రెడ్డి, వెంకటేష్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

!!పెద్దకర్మ!!



కీ.శే.దొండ్లవాగు రమణమ్మ
జననం:01-06-1969 - మరణం: 12-02-2024
తేది: 22-02-2024 గురువారం, సాయంత్రం 5.00 గం,,లకు
పెద్దకర్మ కార్యక్రమము నిర్వహించబడును.
మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం... అనురాగానికి చిరునామా...
మీ హృదయం.. ప్రేమను రాగాలతో మా అందరి హృదయాలను గెలిచి...
అలసి సొలసి పోయి విశ్రమించిన మీకు మా హృదయపూర్వక ఘననివాళులు అర్పిస్తూ...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో..... మీ....
మీ... దొండ్లవాగు శ్రీనివాసులు
కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు.
అడ్రస్: రాయల్స్‌రోడ్, కొత్త గంగిరెడ్డి హాస్పిటల్ ఎదురుగా,బాకరాపురం, పులివెందుల

వార్త విలేకరులు కావలెను
వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు.
అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, సుండుపల్లి, వాయల్పాడు, పెనగలూరు.
సంప్రదించవలసిన చిరునామా:
వార్తా ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 26-02-2024 (సోమవారం)